



Voice of Jagadguru
advaitam paramanandam
an e-magazine on advaita


## Jagadguru Vani  జగద్గురు వాణి - అనుగ్రహ భాషణం



### వాగ్దానములను నిలబెట్టుకోండి

సాధారణంగా, చాలా మంది వ్యక్తులు పెద్ద పెద్ద వాగ్దానములు చేస్తారు. దాని కోసం అది చేస్తాము, ఇది చేస్తాము అని ప్రగల్భాలు పలుకుతారు. చివరకు వారు మాటను నిలబెట్టుకోవడంలో విఫలమవుతారు. ఒకరికి మాట ఇచ్చి దానిని నిలబెట్టుకోలేక పోవడం మహా పాపం, ప్రత్యేకించి, బ్రాహ్మణులకు చేసిన వాగ్దానం నెరవేర్చలేక పోయినప్పుడు.

దీనికి సంబంధించి మహాభారతంలో ఒక కథ ఉన్నది. ఒక అడవిలో నక్క, కోతి స్నేహితులుగా జీవిస్తున్నాయి. నక్క శ్మశానవాటికలో శవాలను తింటూ బ్రతికేది. ఒకసారి, కోతి నక్కను ఇలా అడిగింది...

किं त्वया पातकं पूर्वं कृतं कर्म सुदारुणम् । यस्त्वं श्मशाने मृतकान् पूतिकानत्सि कुत्सितान् ॥

"శవాలు దుర్వాసన వెదజల్లుతుంటాయి గదా, నీవు వాటిని ఎలా తింటున్నావు. నీవు పూర్వ జన్మలో ఏ మహా పాపం చేసావు"?...అని అడిగింది. దానికి నక్క ఇలా సమాధానం ఇచ్చింది:

ब्राह्मणस्य प्रतिश्रुत्य न मया तदुपाहृतम् । तत्कृते पापकीं योनिमापन्नोऽस्मि प्लवङ्गम ॥

"నేను, నా పూర్వ జన్మలో ఒక మహా పాపం చేసినాను, ఏమిటంటే ఓ బ్రాహ్మణునికి వాగ్దానము చేసి, నెరవేర్చలేక పోయాను. ఆ మహా పాపమే నన్ను ఈ దుస్థితికి తీసుకొని వచ్చింది ఈ జన్మలో". యుధిష్ఠిరునికి ఈ కథను వివరిస్తూ, భీష్ముడు ఓ మాట అంటాడు...


तस्माद्दातव्यमेवेह प्रतिश्रुत्य युधिष्ठिर । यदीच्छेच्छोभनां जातिं प्राप्तुं भरतसत्तम ॥

"ఎవరైతే గొప్ప జన్మను కోరుకుంటారో వారు తమ మాటలను, వాగ్దానములను నిలబెట్టుకోవాలి మరియు వీలైనంతగా దానధర్మాలు చేయాలి" అని. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ సత్యాన్ని గ్రహించి, తదనుగుణంగా ప్రవర్తించి భగవంతుని కృపను పొందగలరు.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం.
తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ bhaskaranandanatha@gmail.com

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు...**Source :** VOJ_MARCH_2020


We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji




# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita






## నమామి భగవత్పాదం

మాధవీయ శంకర దిగ్విజయం - శ్రీ విద్యారణ్య మహర్షి

తెలుగు అనువాదము, రచన – శ్రీ భాస్కరానంద నాథ

**శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం,**

**నమామి భగవత్పాదం శంకరం లోక శంకరం.**

**సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం,**


**అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం.**


### CHAPTER 1. VEDIC INDIA IN 8TH CENTURY A.D - అధ్యాయం 1. వేద భారతం - 8 వ శతాబ్దం

బౌద్ధ ధర్మానికి మూల పురుషుడైన బుద్ధుడు అవతరించి వెయ్యి సంవత్సరాలు పైన గడచిపోయినాయి. అహింసా ధర్మం మరియు సంఘం గురించి బౌద్ధ మతం చెప్పినది గాని భగవంతుని ఉనికి గురించి తెలుపలేదు. తరువాతి శతాబ్దాల కాలంలో బుద్ధుడు, బౌద్ధులు తమ ఆలోచనను సమర్థించుకోవడానికి మరియు వారు మూఢనమ్మకాలుగా భావించిన వాటిని వదిలించుకోవడానికి కఠినమైన తర్కాన్ని అభివృద్ధి చేశారు. వారి తర్కం దేవుని అవసరం లేదు అని చెబుతుంది. కానీ బుద్ధులలో అధికులు ఈ నాస్తికవాదాన్ని అంగీకరించ లేదు. వారు బుద్ధుడ్ని దేవుడిగా అంగీకరించి ఆరాధించడం మొదలుపెట్టినారు. బౌద్ధ విహారాలు భారీ పరిమాణాలలో నిర్మించబడ్డాయి. ఖరీదైన లోహాలు, పదార్థాలతో తయారు చేసిన బుద్ధుని విగ్రహాలను ప్రతిష్ఠించి ఎంతో వైభవంగా పూజించారు.

వేద మార్గాన్ని విడిచిపెట్టే దిశగా జనసమూహం క్రమంగా కదిలింది, పవిత్ర సంప్రదాయములను, ఆశ్రమ ధర్మాలను, వేదోక్త విధులను, కర్మలను విసర్జించినారు. సరిగ్గా ఆ సమయములోనే సనాతన ధర్మం యొక్క పునరుజ్జీవనం కోసం బలమైన మరియు అత్యవసరమైన ఉనికి ఏర్పడినది. హిందూ సమాజము శిథిలమై జనులెల్లరూ వైదిక ధర్మము నందు విశ్వాసము కోలుపోయి, అజ్ఞానాంధకారమున మ్రగ్గిపోవుచున్న వేళ, ఆధ్యాత్మిక నైతిక విలువలు అత్యంత హీన స్థితి యందుండిన వేళ, ఈశ్వరాజ్ఞచే కార్తికేయుడు శ్రీ కుమారిలభట్టుగా అవతరించి వేద ప్రామాణ్యమును స్థాపించి కర్మ మార్గమునుద్ధరించినారు. జైమిని, కుమారిల భట్టు మొదలగు వారు అజ్ఞానులైన ప్రజలను మేల్కొల్పి, వైదిక ఆచారాలను క్షుణ్ణంగా పాటించడానికి వారికి సహాయపడ్డారు. వైదిక మతం పూర్వ మీమాంస సూత్రాలతో క్రోడీకరించబడినది. వేద ఆచారములు, కర్మలు మరియు యజ్ఞ క్రతువులు పునరుద్ధరించబడి తిరిగి పూర్వ ఉన్నత స్థితిని తీసుకొనిరాగలిగినారు. ఆచరణలో, అంతిమ లక్ష్యంగా యజ్ఞయాగాదులు, ఆచార కాండ స్థాపితమైనది కానీ నిజమైన వేద సూత్రములను మరచిపోయినారు. ఆధ్యాత్మిక అంతర్దృష్టి లేకపోవడం వల్ల ఇది బహిర్గతమైనది. అటువంటి కీలకమైన సందర్భంలో, కోటి సూర్య సమాన తేజస్కులై, వైదిక ధర్మదుందుభి మ్రోగించుచూ, లుప్తమైన వేద ధర్మమును, సనాతన ధర్మమును పునః స్థాపించుట కొరకై, సాధు సంరక్షణార్థము, దుష్ట శిక్షణార్థము సాక్షాత్తు కైలాస శంకరులే కాలడి శంకరులుగా, **ఆది శంకరాచార్యులుగా** ఈ లోకమునందు అవతరించి, నడయాడి ధర్మ సంస్థాపన మొనర్చెను. #సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు#

"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya





## ||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

तपोभिः क्षीणपापाणां शान्तानां वीतरागिणाम् ।

मुमुक्षूणामपेक्ष्योऽय-मात्मबोधो विधीयते ॥ १॥

తపోభిః క్షీణపాపాణాం శాంతానాం వీతరాగిణాం |

ముముక్షూణామపేక్ష్యోఽయ-మాత్మబోధో విధీయతే ||1||





తపస్సు ద్వారా పాపములను నశింపజేసుకొని, రాగ ద్వేషములను త్రెంచుకొని, ప్రశాంత చిత్తము గల వారికి, మోక్షాపేక్ష గల వారి కోసం 'ఆత్మ బోధ' అనే ఈ ఆత్మజ్ఞానాన్ని వివరిస్తున్నాను.

Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tirtha Mahāswāmiji (file photo)

बोधोऽन्यसाधनेभ्यो हि साक्षान्मोक्षैकसाधनम् ।

पाकस्य वह्निवज्ज्ञानं विना मोक्षो न सिध्यति ॥ २ ॥

బోధోఽన్యసాధనేభ్యో హి సాక్షాన్మోక్షైకసాధనం |

పాకస్య వహ్నివజ్ఞానం వినా మోక్షో న సిధ్యతి ||2||

వంటకు నిప్పు ఎలా ప్రత్యక్ష కారణమో, అలాగే ఇతర అన్ని సాధనాలకన్నా ముక్తికి ప్రత్యక్ష సాధనం ఆత్మజ్ఞానం. ఆత్మ జ్ఞానం లేక మోక్షము సిద్ధించదు.

अविरोधितया कर्म नाऽविद्यां विनिवर्तयेत् ।

विद्याविद्यां निहन्त्येव तेजस्तिमिरसङ्घवत् ॥ ३ ॥

అవిరోధితయా కర్మ నాఽవిద్యాం వినివర్తయేత్ |

విద్యావిద్యాం నిహంత్యేవ తేజస్తిమిరసంఘవత్ ||3||

కర్మ అజ్ఞానాన్ని నాశనం చేయజాలదు, ఎందుకంటే అది అజ్ఞానమునకు భిన్నముగా, వ్యతిరిక్తముగా లేదు గనుక. ఎలా వెలుగు లోతైన చీకటిని కూడా నాశనం చేయగలదో, అలా జ్ఞానం అజ్ఞానాన్ని నాశనం చేయుచున్నది. (Will continue….)

## Aparokṣānubhūtī   అపరోక్షానుభూతి

**श्रीहरिं परमानन्दमुपदेष्टारमीश्वरम् ।**

**व्यापकं सर्वलोकानां कारणं तं नमाम्यहम् ।। १ ।।**

శ్రీహరిం పరమానందముపదేష్టారమీశ్వరం |

వ్యాపకం సర్వలోకానాం కారణం తం నమామ్యహం ||1||

**పరమానంద స్వరూపుడు, గురువులలో ప్రప్రథముడు, ఈశ్వరుడు, సర్వ వ్యాపకుడు, జగత్తుకు కారకుడైన శ్రీ హరి పాద పద్మములకు నమస్కరిస్తున్నాను.**

**अपरोक्षानुभूतिर्वै प्रोच्यते मोक्षसिद्धये ।**

**सद्भिरेव प्रयत्नेन वीक्षणीया मुहुर्मुहुः ।। २ ।।**

అపరోక్షానుభూతిర్వై ప్రోచ్యతే మోక్షసిద్ధయే |

సద్భిరేవ ప్రయత్నేన వీక్షణీయా ముహుర్ముహుః ||2 ||

**జీవిత పరమార్థమైన మోక్షాన్ని పొందడానికి అపరోక్షానుభూతి (ఆత్మసాక్షాత్కారం) యొక్క గొప్ప వివరాల గురించి ఇక్కడ పొందుపరచబడినది. నిర్మలమైన హృదయం గల వారు మాత్రమే శ్రద్ధాభక్తులతో ఇక్కడ ప్రబోధించబడిన సత్యాన్ని నిరంతరం ధ్యానించాలి.**

**स्ववर्णाश्रमधर्मेण तपसा हरितोषणात् ।**

**साधनं प्रभवेत् पुंसां वैराग्यादिचतुष्टयम् ।। ३ ।।**

స్వవర్ణాశ్రమధర్మేణ తపసా హరితోషణాత్ |

సాధనం ప్రభవేత్ పుంసాం వైరాగ్యాదిచతుష్టయం ||3||

**ఇంద్రియ సుఖాల్ని పరిత్యజించి, చిత్త శుద్ధితో నిరంతర సాధన చేస్తూ జీవితంలో నిత్య కర్మాచరణ గావిస్తూ, దైవానుగ్రహం కోసం శ్రీహరిని ఆరాధించే మానవతోత్తములకు, ఆత్మ జ్ఞాన ప్రాప్తికి ప్రథమ యోగ్యతలు అయిన వైరాగ్యం, నిత్యానిత్య వస్తు వివేకం, శమదమాదులు, ముముక్షత్వం అనబడే సాధన చతుష్టయం, సంప్రాప్తిస్తాయి.**

**తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ**

(Will Continue…)

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: The Multifaceted Jivanmukta జగద్గురువులు శ్రీ శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ......**

"ఒకసారి నేను శృంగేరిలో ఉన్నప్పుడు, వికసించిన పద్మాలు నా మదిలో కదలాడినాయి. మరుక్షణం నా మనసు గురు పాద పద్మముల మీద నిలిచింది. వారి పవిత్ర పాద పద్మములకు ఒక్కో పద్మాన్ని భక్తితో సమర్పిస్తూ పాదార్చన చేస్తూ వచ్చాను. జగద్గురువులు నరసింహవనం నుండి బయలుదేరినప్పుడు నేను నా మానసిక అర్చనను ప్రారంభించినాను, వారు నదిని దాటి అక్కడి దేవాలయాలను సందర్శించి, తిరిగి నరసింహవనం వచ్చే వరకు నా మానసిక అర్చన కొనసాగుతూనే వున్నది. వారి నివాసమైన సచ్చిదానంద విలాస్‌లోకి ప్రవేశించే ముందు, ఒక్కసారి వారు నా వైపు తిరిగి, నవ్వి గంభీరంగా లోపలికి వెళ్ళారు. ఆ రోజు సాయంత్రం వారు నా కోసం కబురు పంపారు. శారదాంబ చిత్రంతో వున్న ఒక వెండి నాణెమును వారి చేతులతో పట్టుకొని కొన్ని నిమిషాలు కళ్ళు మూసుకున్నారు. సాధారణంగా ప్రకాశవంతమైన వారి ముఖం ఆ రోజున మరింత శోభాయమానంగా కనిపించింది. శ్రీ గురు చరణులు నన్ను ఆ నాణెంతో ఆశీర్వదించి మంత్రాక్షతలు ఇచ్చినారు. తరువాత నేను 33వ మరియు 34వ మఠాధిపతుల అధిష్టానం ఉన్న భవంతి దగ్గరకు వెళ్లి నా యజ్ఞోపవితమునకు నాణెమును ముడి వేసినాను. కృష్ణస్వామి అయ్యర్ (34 వ ఆచార్యుల వారి గురించి వ్రాసిన రచయిత మరియు సన్యాస స్వీకారం తరువాత శ్రీ జ్ఞానానంద భారతీగా పిలువబడ్డారు) నన్ను గమనించి, 'మీరు ఏదైనా పాదపూజ చేశినారా? 'ఈ లాకెట్టు పాదపూజ చేసిన వారికి మాత్రమే ఇవ్వబడుతుంది' అని అన్నారాయన. నేను ఏ పాదపూజ ను లాంఛనంగా, భౌతికంగా చేయలేదు, కానీ ఉదయం మానసిక పూజ చేసినాను అని జరిగింది పూర్తిగా వివరించాను. 'ఓహో అలాగా', ఆ ఆరాధనా ఫలమే ఇది. మీరు గురువుల సమక్షంలో చేసిన మానసిక పూజా తత్ఫలితమే ఈ ఆశీర్వాదం. వేలాది మైళ్ళ దూరంలో ఉన్నవారి మనస్సులలో శుభాకాంక్షలు ఇవ్వగల దేవుడిలాంటి గురు దేవుళ్ళు మన గురువులు. వారు తప్పక అన్నీ గమనిస్తారు.

తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ bhaskaranandanatha@gmail.com


| Editorial Board | | |
|---|---|---|
| Sri Dr V R Gowri Shankar | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B Srimathi Veeramani | Chief Editor | Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |